వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 7 సెప్టెంబరు , 2023

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం



**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్6(వాయిస్ టుడే):** బీసీ సంక్షమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశపెద్ది శ్రీధర రాజ్ లను సన్మానం చేసిన బీసీ నాయకులు మూడు దశబ్దాల పైగా బీసీ ఉద్యమంలో ఉండి అహర్నిశలు బీసీ ల కోసం ఉద్యమిస్తున్న బీసీ ఉద్యమకారుడిని కరీంనగర్ జిల్లా కేంద్రం లోని సుల్తానాబాద్ మండలం బీసీ యువజన సంఘం అధ్యక్షులు చొప్పరి సంతోష్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది,ఈ కారిక్రమం లో బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ వియ్యపురం రవీంద్ర చారి బీసీ ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు శిరిశెట్టి రాజేష్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారుల సమన్వయ సమావేశం



**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ సెప్టెంబర్6(వాయిస్ టుడే):** రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్.డిఐ జి ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ కరీంనగర్ రూరల్ ఏసిపి,కరుణాకర్ రావు, కరీంనగర్ టౌన్ ఏ సి పి, నరేందర్ ఆధ్వర్యంలో బొంత కుంటపల్లి గెస్ట్ హౌస్ సుల్తానాబాద్ లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులుతో తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించడానికి సమావేశమయ్యారు.ఎన్నికల ముందు, ఎన్నికల సమయం లో జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా,ఎన్నికల ముందు, ఆ సమయంలో మద్యం,నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు.గంజాయి ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరిగింది,ఈ సమావేశంలో పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ కరీంనగర్ రూరల్ ఏసిపి , కరుణాకర్ రావు, కరీంనగర్ టౌన్ ఏ సి పి, నరేందర్, మరియు పెద్దపల్లి సీఐ అనీల్,సుల్తానాబాద్ సీఐ జగదీశ్ , కరీంనగర్ రూరల్, సీఐ ప్రదీప్, ఎల్ ఎం డి సీఐ ఇంద్ర సేన రెడ్డి, చొప్పదండి సీఐ రవీందర్ లతో సుల్తానాబాద్ యస్.ఐ విజేందర్ , జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణ, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ ఐ శ్రీనివాస్, పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్, టేకుమట్ల యస్.సుధాకర్ లు పాల్గొన్నారు..

## ఎన్ హెచ్ ఎం సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 06 (వాయిస్ టుడే) :** నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే



పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న నిరాహార దీక్షలు బుధవారం నాటికి ఏడో రోజుకు చేరడంతో జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ఎన్హెచ్ఎం స్క్రీన్లో పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్ల వారిని పర్మినెంట్ చేయాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన ఉద్రిక్తం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్హెచ్ ఎం రాష్ట్ర కార్యదర్శి గాదె మోహన్, హేమలత, సమత పావని,ఏఐటీయూసీ నాయకులు బాపు యాదవ్. మరియు అన్ని విభాగాలకు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

## దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఈ భూమిపై ఆచరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణుడు



**గంభీరావుపేట 06 (వాయిస్ టుడే ప్రతినిధి కస్తూరి శ్రీనివాస్) :**దుష్టశిక్షణ శిష్టరక్షణ కోసం ఈ భువిపై అవతరించిన అవతారపురుషుడు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు జరుపుకుంటున్నట్టు ఆక్స్ ఫర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా భారతదేశ వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో జరుపుతామని సంతోష్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శ్రీకృష్ణుని గోపికల వేషధారణలతో ఉన్న చిన్నారులచే ఆటపాటలతో పాటుగా ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చేపూరి కిషన్, దేవరాజు,రాజు, పద్మజ తదితరులుపాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్ విద్యార్థి తనీష్ చంద్రకు దక్కిన అరుదైన గౌరవం



LIC of India వారు నిర్వహించిన క్విజ్ పోటీలో జమ్మికుంట లోని పలు పాటశాల ల విద్యార్థులు పాల్గొనడం జరిగింది, ఈ పోటీలో కాకతీయ స్కూల్స్‌కి చెందిన తనీష్ చంద్ర విజయం సాధించాడు. ఈ విజయాన్ని సాధించినందుకు పాటశాల యజమా న్యం మరియు తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా
# చిగురుమామిడి జడ్పీటీసీ గీకురు రవీందర్

**చిగురుమామిడి (వాయిస్ టుడే):** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రస్తుత చిగురుమామిడికి చెందిన గీకురు రవీందర్ ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేస్తూ, రెండుసార్లు సర్పంచ్ గా ప్రస్తుతం జడ్పిటిసి సభ్యునిగా 25 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ఉండి, బీసీ సంక్షేమము పట్ల అవగాహనతో నిరంతరం బహుజన ప్రయోజనాల కోసం పోరాడే తత్వమున్న వ్యక్తిని నియామకం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ తనపై



నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి ఇవ్వడం పట్ల హర్షం వెలిబుచ్చుతూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. బీసీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడుతానన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియామకం చేసిన జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గారికి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి పందుగ బాలు ముదిరాజ్ గారికి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారికి,బీసీ సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## దుబ్బాకలో మెదక్ సిద్దిపేట కామారెడ్డి సరిహద్దు ప్రాంతాల పోలీస్ అధికారులతో అడిషనల్ డీసీపీ శ్రీనివాసరావు సమావేశం

**దుబ్బాక( వాయిస్ టుడే) న్యూస్ సెప్టెంబర్ 6:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని పోలీస్ స్టేషన్లో రానున్న శాసనసభ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని సరిహద్దు పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒకరికి ఒకరు సహకరిస్తూ సమాచారాన్ని ఇచ్చే పుచ్చుకోవాలని పాత నేరాల పట్ల అన్నిగా ఉంచాలని సిద్దిపేట అడిషనల్ డీసీపీ అర్బన్ శ్రీనివాసరావు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని సీఐ కార్యాలయంలో సిద్దిపేట మెదక్ కామారెడ్డి జిల్లాల సరిహద్దు గ్రామాలలో గల పోలీస్ స్టేషన్లో ఉన్న పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో రానున్న ఎన్నికల సందర్భంగా ఎన్నికలలో భద్రత బలమైన అంశాలపై



వారు చర్చించారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి పాల్గొన్ .సురేందర్ గౌడ్ గజ్వేల్ ఏసిపి రమేష్ దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ మెదక్ కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణష్టమి వేడుకలు

**హుస్నాబాద్ సెప్టెంబర్06 (వాయిస్ టుడే):** హుస్నాబాద్ పట్టణం లోని నవ భారత్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గంగరవెని రవి ఆద్వర్యంలో కార్య క్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు కృష్ణుని మరియు గోపికల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.తరువాత ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు 10వ తరగతి స్టుడెంట్ సాయి సంద్గున్ ఉట్టి కొట్టాడు తదనంతరం విద్యార్థులు




ఉపాధ్యాయులు రస్సీ – గస్సీ కార్యక్రమంలో చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల డైరెక్టర్ గంగారవేని రాజు, ప్రిన్సిపాల్ వినీష్, ఇంచార్జీ జయ టీచర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హిందూవాహిని ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

### స్థానికులను ఆకట్టుకున్న కబడ్డీ పోటీలు

**నిర్మల్ జిల్లా.సెప్టెంబర్.6(వాయిస్ టుడే):** మండల కేంద్రమైన ముధోల్లోని శ్రీపశుపతినాథ్ శివాలయ ఆలయ ప్రాంగణంలో బుధవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని హిందు వాహిని ఆధ్వర్యంలో గోమాత పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కబడ్డీ పోటీలు విశేషంగా అకట్టుకున్నాయి. మొత్తం 25 జట్లు పోటీల్లో పాల్గొని నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడడం ప్రేక్షకులను కనువిందు చేసింది. పోటీల అనంతరం



ఉట్టిని పలగొట్టడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతకు రూ.20వేలు మొదటి బహుమతిగా, రెండవ బహుమతిగా పదివేల ఒకటి అందించారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ముస్తఫానగర్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు


**గంభీరావుపేట సెప్టెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి):** గంభీరావుపేట మండలంలోని ముస్తఫా నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు గోపికలు, కృష్ణుని వేషధారణలతో పాఠశాలలో సందడి చేశారు.. విద్యార్థిని, విద్యార్థులతో ఆట పాటల ద్వారా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గంద్యాడపు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సనాతన ధర్మం, సాంప్రదాయాలు సంస్కృతి పట్ల మరింత అవగాహన భక్తిశ్రద్ధలు



పెరుగుతాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటుగా ఉపాధ్యాయులు శనిగరపు రామచంద్రం, ముత్తయ్యగారి నాగరాజు ఉపాధ్యాయుని రాజ్యలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామసముద్రం చెరువు నలుగు అలుగు

**దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ సెప్టెంబర్ 6,** దుబ్బాక పట్టణంలో రామసముద్రం చెరువు నలుగు పారి రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు నీరు వల్ల ఇబ్బందులు పడుతున్న అలుగు పారి రోడ్డుపై నీరు వల్ల ప్రవహిస్తున్న వాహన దారులు.. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఉన్న రామసముద్రం కట్ట ఉధృతంగా పొంగి పొర్లుతుంది రోడ్డుపై నుంచి వెహికిల్ వెళ్లడంతో దుబ్బాక నుండి సిద్దిపేట వెళ్లే మార్గంలో ప్రయాణికులు బుధవారం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అధికారులు వెంటనే స్పందించి మత్తడి వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు దుబ్బాక నుండి సిద్దిపేట



వెళ్లాలంటే వెహికిలలోకి నీళ్లు పోయి వెహికల్స్ అక్కడనే ఆగిపోవడం జరుగుతుంది. కావున దుబ్బాక ఎమ్మెల్యే గాని మరియు ఎంపీ గారు గాని వెంటనే స్పందించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## అద్భుతంగా ప్రభుత్వ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**చిగురుమామిడి (వాయిస్ టుడే):** చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు బుధవారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు గోపికలు, గోప బాలురుగా రాధా కృష్ణలుగా వేషాధారణలతో నృత్యాలు, జై కృష్ణ నినాదాలతో పాఠశాల పరిసరాలు మార్మోగాయి. ఒక ప్రభుత్వ పాఠశాలలో అందునా గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం వలన పిల్లలకు మన ఆచార సంప్రదాయాలను మన సంస్కృతి గురించి తెలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.



రామచంద్రా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.జ్యోతి, కే.ప్రేమలత, ఆర్, ఉపేందర్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముకుంద రెడ్డి

## ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు ముకుంద రెడ్డి, ఎడ్ల రమేష్

**కరీంనగర్ సెప్టెంబర్ 06(వాయిస్ టుడే,):** విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను (అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్, సిస్టం అనలిస్ట్, టెక్నికల్ పర్సన్స్, కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్, యుఆర్ఎస్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, ఎంఐఎస్, డాటా ఎంట్రీ ఆపరేటర్, డీఎల్ఎంటీ మెసెంజర్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, ఐఈఆర్ పీ) వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినీమం టైం స్కేల్ అమలు చేయాలని తెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల రిలే దీక్షలకి సీఐటీయూ సంపూర్ణ మద్దతు ఇస్తామని జిల్లా అధ్యక్షుడు ముకుంద రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవేనని, ముఖ్య మంత్రి కేసీఆర్. డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, ఎంఎస్ జిల్లా అధ్యక్షులు దీప్తి సుకన్య, వర లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు జిలాని, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల జిల్లా అధ్యక్షుడు కనుకుల రమేష్, మహేష్, అశోక్, అయోధ్య, డీపీఓ స్టాప్ రాజశేఖర్, శ్రీనివాస్, భరత్, శంకర్, యుఆర్ఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.


## వికలాంగులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి -అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్




**కరీంనగర్ సెప్టెంబర్ 06(వాయిస్ టుడే):** జిల్లాలో సీనియర్ సిటిజన్స్, వికలాంగులందరూ ఓటర్లుగా గుర్తించబడాలని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో వికలాంగులు, వృద్ధులందరు ఓటర్లుగా నమోదు కాబడాలని అన్నారు. ఓటరు జాబితాను ప్రచురించి స్పెషల్ క్యాంపేన్ లను జిల్లాలో నిర్వహించడం జరిగిందని, వీటి ద్వారా నూతన ఓటర్ల వివరాలు నమోదు చేయడం, జాబితాలో మార్పులు చేర్పులను అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులను ఓటర్లుగా గుర్తించేలా చూడాలన్నారు. వోటర్స్.ఈసీఐ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా స్వయంగా మొబైల్లో ఓటర్ జాబితాలో వివరాలను చూసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్, డీఆర్డీఓ శ్రీలతరెడ్డి, డీడబ్ల్యూఓ సరస్వతి, స్వీప్ నోడల్ అధికారి రవిందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ కేశవ రెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోసం అంజయ్య, డే కేర్ సెంటర్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ధరణిలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి: కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ సెప్టెంబర్ 06(వాయిస్ టుడే):** జిల్లాలోని ఏ మండలంలో కూడా ధరణిలో పెండింగ్ లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్



కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో ధరణి పెండింగ్ పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ధరణి మాడ్యూల్స్ ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి ఆ తర్వాత చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉ న్నట్లయితే వాటిని సమీక్షించి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తులు వచ్చినప్పుడు మొదటగా ఫిజికల్ పొజిషన్ లో ఎవరు ఉన్నారు, వారికి భూమిపై హక్కు ఏ విధంగా వచ్చింది, టైటిల్ పాస్ బుక్ లను పరిశీలించాలని, రిజిస్ట్రేషన్ ద్వారా భూమిపై హక్కును కలిగి ఉన్నట్లయితే అతనికి భూమి అమ్మే వ్యక్తికి హక్కు ఏ విధంగా వచ్చిందనే విషయాలను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇన్ చార్జి డీఆర్ఏ పవన్, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.